# బ్రహ్మచారి

డి. శ్రీధర బాబు

**ఒక** ఆశ్రమంలో ఇద్దరు ఋషులు ఉండేవారు. శౌనకుడని, అభిప్రతారి అని వారి పేర్లు. వారికి వాయుదేవుడు ఆరాధనా దైవం. ఒక రోజున మధ్యాహ్నం భోజనం చేయబోయే సమయంలో వీధి తలుపు ఎవరో తట్టారు. ఆకలితో ఒక బ్రహ్మచారి ద్వారంవద్ద "భవతి భిక్షాం దేహి!" అని అంటున్నాడు. లోపలినుండి "వెళ్ళు, అబ్బాయ్ వెళ్ళు. ఇది సమయం కాదు" అని సమాధానం వచ్చింది. భిక్ష పెట్టకుండా పొమ్మని అలా చెప్పటం అతనికి కొత్త విషయం కాదు. కాని ఋష్యాశ్రమంలో ఈ తిరస్కారం లభించటం అతనికి ఆశ్చర్యం కలిగించింది. అతడు తేలికగా ఒక పట్టాన ఆశ్రమవాసులను విడిచిపెట్టదలుచుకోలేదు.

మళ్ళీ ఆశ్రమాధిపతులను ఉద్దేశించి, "అయ్యా! తమరు ఏ దేవుని ఆరాధిస్తూ ఉంటారు?" అని ప్రశ్నించాడు.

ఆ ఇద్దరు ఋషులలో ఒకాయన చెప్పాడు: "అబ్బాయ్! నువ్వు మహా మొండివాడివిలాగా కనిపిస్తున్నావు. మా ఉపాసనాదైవం వాయువు. ఆయనకు ప్రాణం అని మరొక పేరు."

బ్రహ్మచారి దాన్ని ఆధారంగా ఇలా వివరించటం ప్రారంభించాడు: "స్వామీ! ఈ ప్రపంచం యావత్తు ప్రాణంవల్ల రూపం దాల్చినదని, తిరిగి ప్రాణంలోనే లయం అవుతుందని తమకు తెలుసునని అనుకొంటాను. ప్రాణం వ్యక్తమైన వాటిల్లోను, అవ్యక్తమైనవాటిల్లోను వ్యాపించి ఉన్నదని తమకు తెలిసే ఉండాలి."

ఆ ఋషి సమాధానం ఇచ్చాడు : "ఎందుకు తెలియదు? మాకు తెలిసినదే నీవు మాకిప్పుడు చెప్పావు. ఇది మాకు తెలియని కొత్త విషయమేమీ కాదు."

బ్రహ్మచారి తిరిగి ప్రశ్నించాడు : "సరే! ప్రస్తుతం మీరు అన్నం తినబోతున్నారు కదా? ఆ అన్నం ఎవరికోసం మీరు తయారుచేసినారు? ఎవరికి ఆరగింపు చేయటానికి?"

ఋషి, "మేము ఆరాధించే వాయుదేవునికి సమర్పించడానికి" అని సమాధానమిచ్చాడు.

బ్రహ్మచారి, "అయితే వినండి. ప్రాణం విశ్వం అంతా వ్యాప్తం అయి ఉన్నదని మీరు అంగీకరించారు. ఆ ప్రాణానికి మీరు నైవేద్యంగా అన్నం వండారు. ఆ విశ్వంలో ఒక భాగంగా నేను ఉన్నాను. అంటే నాలోకూడా

(తరువాయి 22 వ పేజీలో)



మా హృదయపూర్వక
స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలు

గెంగా బ్రాండ్
ఫాబ్రిక్స్

★

చేనేత దినుసులు

పేరుగాంచిన
'6000', 'యువరాజ్'
మరియు ఇతర
ధోవతి రకాలు,
2×4 లుంగీలు,
G. 51, G. 71 మల్లు రకాలు,
లాంగ్‌క్లాత్,
షీటీలు మొదలైనవి.

పవర్‌లూము రకాలు

మేలైన మంచి పద్ధతిలో
మా పవర్‌లూములందు
తయారుచేయబడిన
SM. 901, SM. 801 మల్లు
గాడా రకాలును
ధోవతులును విక్రయింపబడును.

ఎన్. అణ్ణామలై ముదలియార్
పోస్ట్ బాక్స్ నం.79. ఈరోడ్.
ఫోన్ 122. తంతి. గెంగాబ్రాండ్.

## మీకు తెలుసా?

1 మన దేశంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినది ఎప్పుడు?

2. మహాత్మాగాంధీ సతీమణి కస్తూరిబాయి మృతిచెందినది ఎప్పుడు?

3. 1936 ఎన్నికలలో పాల్గొన్న తరువాత కాంగ్రెసు ఎన్ని రాష్ట్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది?

గాంధీ—ఇర్విన్ ఒప్పందం ఏ సంవత్సరంలో జరిగినది?

5. శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైనప్పుడు ఆయన వయసు ఎంత?

6. బెంగాల్ విభజించినది ఎప్పుడు?

7 బ్రిటిష్‌వారు తమ మాట నిలబెట్టుకోలేదని హిందువులు, ముస్లిములు కలిసి నిరాహారదీక్ష జరిపినది ఎప్పుడు?

(జవాబులు 27 వ పేజీలో)

## పండిన చెట్టు

చక్కా వచ్చారు కుర్రాళ్లంతా. ఆ హడావిడిలో ఒకళ్ల కాళ్లలో యింకోళ్ల కాళ్లుపడి గోపీ క్రిందపడ్డం; క్రింద మోకాలూ, పైన పై పెదవీ చిట్లడం జరిగిపోయింది. రక్తం తుడుచుకుంటూ, ఏడుస్తూ యింటిదారి పట్టాడు గోపీ. తోడుపెళ్లికొడుకులా ముఖం వేలేసుకుని కిట్టిగాడుకూడా నాయనమ్మ దగ్గరికి వచ్చాడు. "మరేం, నాయనమ్మా, గోపీ పడ్డాడు. పెద్ద దెబ్బ తగిలిందే" — అంటూ భయంతో ఏడవడం ప్రారంభించాడు. నాయనమ్మ రామకోటి పుస్తకం పక్కనుపెట్టి పంచదార డబ్బా పట్టుకుని అరుగుమీద ఏడుస్తూ కూర్చున్న గోపీ దగ్గరికి వచ్చింది. నాయనమ్మను చూడగానే గట్టిగా ఏడ్చేశాడు గోపీ. "పరవాలేదు లేరా. పంచదార అద్దేస్తే రక్తం కట్టేస్తుందిలే. అయినా ఎండవేళ యివేం పన్లు చెప్పు? కూర్చుని ఏ పుస్తకమో చదువుకోకూడదూ? ఏరా కిట్టిగా?" అంటూ కిట్టిగాణ్ణి గదమాయించింది. అసలు తనే దీనికి దారి తీసిందని తెలుస్తే తిడుతుందని "బాబాయి పిలుస్తున్నాడే. ఇప్పుడే వస్తా" నంటూ ఒకే పరుగున పారిపోయాడు కిట్టిగాడు.

"నాయనమ్మా, వాడే తన్నమన్నాడే. అందుకే వెళ్లానే" అని బెక్కుతూనే అన్నాడు గోపీ.

"కూసేగాడిదొచ్చి మేసే గాడిదని చెరిచిందిట! రానీ, చెప్తాను వాడి పని" అంటూ పంచదార డబ్బా పట్టుకుని లోపలికి నడుస్తూ "ఆదేమిటో! పండిన చెట్టుకే రాళ్ల దెబ్బలు!" అని నెమ్మదిగా అనుకుంది నాయనమ్మ.

'అమ్మ బాబోయ్! తోటలోకి వెళ్లాం అని నాయనమ్మ కెలా తెలిసిందో?' అని ఆశ్చర్యపోయాడు గోపీ.

—పిన్ని

## బ్రహ్మచారి

( 20 వ పేజీ తరువాయి)

ప్రాణం ఆవరించి ఉన్నదన్నమాట. ఆకలిగొని ప్రాణంతో నిండి ఉన్న ఈ బ్రహ్మచారి శరీరంతో వాయుదేవుని రూపం భిక్షమడుగుతున్నాడు" అన్నాడు.

ఋషి ఈ వివరణకు సంతోషించాడు. "బాగుంది, బ్రహ్మచారీ! నీ వివరణ చాలా బాగుంది. సత్యం. నువ్వు చెప్పింది ముమ్మాటికి సత్యం."

చివరకు బ్రహ్మచారి ఇలా చెప్పాడు "ఋషులారా! మరి మీరు నాకు భిక్షం పెట్టము సొమ్మని నన్ను తిరస్కరించడంవల్ల నాలో ఉన్న ప్రాణాన్నికూడా తిరస్కరించినట్లే కదా! అంటే మీరు ఎవరికోసమని అన్నం వండామని చెప్పారో ఆ దేవునికే ఆహారాన్ని సమర్పించడానికి నిరాకరిస్తున్నారన్నమాట."

ఋషులు ఆ మాటలు విని చాలా సిగ్గుపడ్డారు. గౌరవ పురస్సరంగా బ్రహ్మచారిని ఆశ్రమంలోపలకు ఆహ్వానించారు. ఆ ఋషులు కేవలం తమకున్న బాహ్యదృష్టిని పోగొట్టుకొన్నారు. ఊరికే ఉపాసనాద్వైవం బాహ్యరూపాన్ని ఆరాధించడమేకాక, ఆంతర్యం తెలుసుకొని ఆరాధన సాగించాలనేది అర్థం చేసుకొన్నారు.

*(ఛాందోగ్యోపనిషత్తు నుంచి)* ★